ఉ. బోధిగుహామహత్వము సు
బోధవిశారదుండైన తత్త్వపో
నాధుమహత్వమో యిది య
నంతవికాస మొసంగు నోషధీ
సాధుమహత్వమో ప్రణవ
శబ్దనగాంగమహత్వ మొక్కొ వి
ద్యాధరసిద్ధసాధ్యసక
లామరసంఘ మిటఁ జరించెడున్. ౫౭

సీ. మేను మేనునఁ జేర్చి మృదువుగా నిమురుచు
నాదరించెడునట్లు లప్పు డప్పుడు
చెవిఁ జేరి నిక్కి నచ్చెంగువుగా గుహ్యంబుఁ
జెప్పి రంజించున ట్లొప్పు చోకటఁ
జెక్కిలిఁ దాకుచు జేరి ముద్దాడి స్వ
ప్రేమంబుఁ దివిరి చూపించునట్లు
శీర్షంబుఁ దాకుచు జనుకుచు హిమకణా
వలి నభిషేకంబు సలుపునట్లు

గీ. చిక్కుఁ బడపముల భక్తిని మ్రొక్కునట్లు
మించు దీవియ లట్టిట్టు మెఱయు జ్యోత్స్న
లామహాయోగి చనుదెంచి యాదరించి
చెంతఁ గూర్చున్న వేళ సత్యాంతరక్తి. ౫౮

మ. చిరుచేమంతులు మోముల హిమకణ
శ్రీమోద బాష్పంబు ల

నాస్తియటంచు, శత్రుగమ
నంతరంగా స్థిరవృత్తి నిల్వదే. ౨౬

ఉ. రజ్జున సర్పభావమును
రాజితభావను శుక్తి నెట్టుల
ట్లజ్జగమెల్ల భాసిలెడు
నేర్పడి బ్రహ్మమునం దవిద్యచేన్
సజ్జను లాయవిద్యయను
సంశయమునంబును జ్ఞానదీప్తిచే
సజ్జనసేవను బ్రహ్మము న
ముజ్వలతేజమునన్ గనంబడున్. ౨౭

ఉ. మాయను జన్మమృత్యుయుత
నస్థిరశరీరము గాంచి యంతటన్
మాయను దరింపలేక భవ
మగ్నులు సంతతదుఃఖపూరితుల్
మాయను భ్రాంతిసంయుతులు
మాంద్యమునన్ గృశియింత్రు మూఢులీ
హేయవిమోహసంసృతి దు
రేషణముల్ కడుబాధ సేయఁగన్. ౨౮

ఉ. సంభవవార్ధి నెల్లపుడు
నెందఱో మునుఁగుచు నున్నవారలై
యాధయదస్థితిన్ గనియు
హీనులు జీవితకాలమెల్ల మా

ద్యమ మొప్పన్ ధరియించి ధారణము ప్ర
త్యాహారమున్ గూడగన్
విమలంబైన సమాధినుండ గుహలే
విశ్వంబునం దర్హ్వముల్
భ్రమ నిండన్ గలుపంగ యోగముల నా
పత్తుల్ ఘటిల్లున్ జుమా. ౧౨

ఉ. వృత్తుల నన్నిఁటిన్ దఱిమి
రిత్తమనంబును గూడఁ బాసి య
త్యుత్తమరీతి నస్థితను
నూర్జితవృత్తిఁ ద్యజించి యద్వయా
యత్తముఁ జేసి యాత్మఁ గను
నబ్బురమానసుఁ బ్రహ్మ తానయై
యుత్తముఁడైన యోగి వెలుఁ
గొందెడు నల్పు లటుండ నేర్తురే. ౧౩

ఉ. ఏమి తరింపఁగాఁ దలఁతు
మిందుల నుండఁగఁ గాలమంచు ని
ష్కామతమైన ముముక్షు లగు
సత్పురుషాళికిఁ బత్యసిద్ధయం
బ్రామహితాస్త్రు లాదిమును
లద్భుతశక్తిని వేదరూపతన్
బ్రేమను సల్పి రీవిధము
వేమనయు బోధనుచే నెఱుంగనే. ౧౪

యీ లలనామణిన్ దెలియు
మీతనికిన్ దలితల్లిగా సఖా. ౬

ఉ. అన్న! విరాన గమ్ము సుఖ
మా? మఱి యెక్కడ నుండి యింతసే
పెన్నగరాక చిక్కితి విం
కేమియు చింతలు లేవుగాదె! యూం
కొన్నది బొజ్జ లెప్పుడే
కొందువు పాలును బువ్వయుంచు ని
చిన్నికుమారునిన్ గని ప
చించును జేరిచి యువ్వ కౌంగిటన్. ౭

ఉ. ఎన్నడుం గావు పట్టి యుటు
లేటికి యీగతి నున్న వాండ వం
చెన్నియొ రీతులన్ వడసి
యింగువ జీరయో నా మిం కేమొ యూ
పన్నిం జూచి మందాల న
పారిక్షపన్ డిసిపించు మింసు న
త్యున్నత మైన యవ్వనియు
కొంచు లిం కన్వరు నాటి రాజుగా. ౮

ఉ. పిన్నదిగాం దలంచుకొను
బిడ్డను పేదతికంబునందు నా
పిన్నను బ్రోవ కన్నపిన
పెద్దలకాళుల గద్దులన్ స్పృశిం

స్ర. ప్రేక్షచ్ఛాత్రుల్సహా
బెగురుచుఁ జనుదేఁ బిట్టుగా నార్చి చంచ
ద్వేషాగ్ని దీప్త
ల్బెలుచఁగఁ జేయుచున్ భీమగండంబులున్ రాల్
కాక్షేయంబుల్ గదాదుల్ [హంబున్
ల్కగములఁ గొంపియున్ గ్రౌర్య మొప్పన్ మ
ద్రక్షోభం బొంపుట్టుల్
పరివారవిధులకా బా డొనర్పంగ నంతన్. ౬

ఉ. ఉత్సవ మంతయున్ జెడియె
నద్భుతమై కెలు "పీకజడ్డ" యన్
గుత్సితవస్త్రబు
ఘోరమి డంచును హైనరాలికిన్
వత్సలుఁడై సనానికి స
వారితపద్ధతి హైంస వావళుల్
తత్సముఖంబునన్ దెలుపఁ
దా విని చింతిలి యోంతఁ డిట్లనున్. ౭

శా. "ఏమీ! యూంతఁడు నింతఁ జేసెన కదన్
హేయంబుగా నంతిలో
మీమానం బెటుపోయె పూరుషులె కా
మీ రెల్లరున్ బారిపోన్
నామాన్యుండగు వీరటంచు జడియం
గఁబోల దిప్పట్లు రేఁ

నేను నవయౌవనోద్భాసి నేమిచెప్ప
నొక్కరుండవు నీవు నే నొక్కరితను
పైనఁజెప్పఁగఁ ద్రప నన్ను బాధ సేయు
నీవ యెఱుఁగుదు చతురత్వనిధివి గాన"
యనెడునుత్కృష్ట కాలంబు లంతమంద
వృక్షమా! నీవు ప్రౌఢిమిని వీడి తయ్యొ!
పాడు పెనగాలి యెందుండివచ్చె నీకు. ౪

ఊరిలో బాలు రంకెలు నూరు వెడలి
యతివిశాలంబవని చేరి యతిముదమున
గ్రోఁతికొమ్మంచుమాని బ్రొద్దుఁగ్రుంక నాఁడి
"మసమసంచని చీఁకట్లు మూసుకొనియె
బ్రహ్మరాకాసి గల దఁట బాఱిపోద"
మంచుఁ బసిగెత్తుమను వార లజ్ఞు లరయ
నిత్యసత్ఫలసుకృతయూసిదునాత్మ
దుష్టభూతాళిఁ బారంగఁ దోలలేదె
వృక్షమా! నీవు ప్రౌఢిమిని వీడి తయ్యొ!
పాడుపెనుగాలి యెందుండివచ్చె నీకు? ౫

ఎన్నొ పశువులు నిన్నుఁ జేరి యెండలందు
గుములుగా విశ్రమించియుఁ గోర్కెఁ దీర
నొండొరుల మేనులను నాకి కొండొకవడి

